**Andhra Jyothi**

## 'గ్రూప్-1' కు 1869మంది హాజరు

హైదరాబాద్, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 రీ మెయిన్స్ రాత పరీక్షకు 1869 మంది హాజరయ్యారు. గ్రూప్-1 మెయిన్స్‌లో 8782 క్వాలిఫైడ్ అభ్యర్థులకుగానూ 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో కేవలం 1869 మాత్రమే హాజరయినట్లు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ పార్వతి సుబ్రమణ్యన్ పేర్కొన్నారు. బుధవారం పేపర్-1 జనరల్ ఎస్సే పరీక్ష నిర్వహించారు. పేపర్-2, 3, 4, 5 పరీక్షలు సెప్టెంబర్ 17, 19, 21, 24వ తేదీల్లో నిర్వహించనున్నారు. అయితే పరీక్ష కేంద్రాల్లో కమిషన్ స్వల్ప మార్పులు చేసింది. సెంటర్ కోడ్ 006 నుంచి 017 కేంద్రాల(మొత్తం 11 కేంద్రాల) అభ్యర్థులను సెంటర్ కోడ్005(భారతీయ విద్యాభవన్)కు మార్చింది. హాల్ టికెట్లలోనూ కమిషన్ మార్పులు చేసింది. కొత్త హాల్‌టికెట్లను బుధవారం రాత్రి నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అభ్యర్థులకు సూచించింది.